క్లుప్తంగా

ప్రయాణికుడికి పర్సు అందజేత



పర్సును అందిస్తున్న డీఎం మూర్తి

సాలూరు: బస్సులో పర్సు పోగొట్టుకున్న ప్రయాణికుడికి పర్సును అందించినట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు. బొబ్బిలి ఉద్దవోలు బస్సులో నారన్నాయుడు వలస నుంచి వస్తుండగా పి.నారాయణరావు అనే ప్రయాణికుడు పర్సును పోగొట్టుకున్నాడు. పర్సులో రూ.9,168 నగదుతో పాటు పలు పత్రాలు ఉన్నాయి. వాటిని పట్టణ ఆర్టీసీ డీఎం మూర్తి సదరు ప్రయాణికుడికి మంగళవారం అందజేశారు.

మత్తు పదార్థాల విక్రయం నిషేధం



సీతానగరం: మాట్లాడుతున్న ఎస్సై ఎం.రాజేష్

సీతానగరం: మండలంలోని విద్యాసంస్థలకు 100 గజాల దూరంలో నెలకొల్పిన బడ్డీలు, కిరాణా, హోటల్స్‌లో నిషేధిత వస్తువులు విక్రయించరాదని ఒకవేళ విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై ఎం.రాజేష్ హెచ్చరించారు. ఈ మేరకు మంగళవారం ఆయన జోగింపేట ఎస్‌టీఈ, గురుకులం, కేజీబీవీ విద్యాలయాల సమీపంలో ఉన్న షాపులను సిబ్బంది, వీఆర్వోలతో కలిసి తనిఖీ చేశారు.

15 తేదీలోగా క్రాప్ ఇన్సూరెన్స్ చేయించుకోవాలి



పొలం పిలుస్తోంది కార్యక్రమంలో మాట్లాడుతున్న ఏఓ శిరీష, పాల్గొన్న రైతులు

సాలూరు రూరల్: మండలంలోని మరిపల్లి, తాడంగి వలస గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాలను ఏఓ శిరీష ఆధర్వంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె రైతులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. అదేవిధంగా పంటరుణాలు లేని రైతులు ఈ నెల 15 తేదీ లోగా పంటల బీమా చెల్లించాలని తెలిపారు. క్రాప్ ఇన్సూరెన్స్‌ను సీఎస్‌పీ సెంటర్లలో గాని మీ సేవ సెంటర్లలో గానీ రైతులు నమోదు చేసుకోవచ్చని చెప్పారు. కౌలు రైతులు వీఆర్ఓ ద్వారా కౌలు కార్డులు పొందాలని దాని ద్వారా ప్రభుత్వ పథకాలకు అర్హత పొందవచ్చన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

దేశవ్యాప్త సమ్మెకు కార్మిక వర్గం సిద్ధం కావాలి



మాట్లాడుతున్న సుబ్బరావమ్మ

మక్కువ: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ బుధవారం జరగనున్న దేశవ్యాప్త సమ్మెలో మక్కువ మండలంలో ఉన్న కార్మికవర్గం అంతా పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కె. సుబ్బారావమ్మ పిలుపునిచ్చారు. సన్నాహక ప్రచారంలో భాగంగా మక్కువ మండలంలో సీఐటీయూ నాయకులు కష్ణ.,దాలమ్మ సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎస్ వై నాయుడులతో కలిసి ఆమె ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు వెంకటలక్ష్మి, సరస్వతి, కమల, గంగ, జానకి పాల్గొన్నారు.

డ్రమ్ సీడర్ పద్ధతిలో వరి నాట్లు మేలు



మాట్లాడుతున్న ఏవో భారతి

మక్కువ: డ్రమ్ సీడర్ పద్ధతిలో వరి నాట్లు వేస్తే మేలు కలుగుతుందని ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు అధికారి ఎం.శ్రవణ్ కుమార్ అన్నారు. ఈ మేరకు మండలంలోని శంబర గ్రామంలో డ్రమ్ సీడర్ పద్ధతిలో నవధాన్యాలు వేసే కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రమ్ సీడర్ పద్ధతిలో ముందుగా ఐదు రకాల నవధాన్యాలు, మినుములు, పెసలు, ఉలవలు, బొబ్బర్లు, గోంగూర, రెండు కేజీల చొప్పున వాడుకోవాలని సూచించారు. ఇలా వేయడం వల్ల పంటలను కలుపుతుందని, నవధాన్యాలను వీడింగ్ చేస్తే సేంద్రియ కర్బనం ఏర్పడి, భూసారం పెరిగి అధిక దిగుబడి సాధించవచ్చన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారిణి చింతల.భారతి, ఎస్ఎఫ్ఏ సీహెచ్ శారద, ఐసీఆర్‌సీలు అల్లు.వెంకటరమణ, చింతాడ లక్ష్మణ తదితరులు పాల్గొన్నారు.



పార్వతీపురం రూరల్: పెదబొండపల్లిలో వైఎస్సార్ జయంతి సందర్భంగా విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న పార్టీ నాయకులు



సీతానగరం: పెదంకలాంలో రాజన్న విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న ఎంపీపీ బి రమణమ్మ



సీతానగరం:మండలకేంద్రంలో మహనీయుని విగ్రహానికి పూలమాలలు వేస్తున్న వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు బి శ్రీరాములునాయిడు.



పార్వతీపురం రూరల్: నర్సిపురంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న గ్రామ సర్పంచ్, వైఎస్సార్‌సీపీ శ్రేణులు



సీతానగరం: ఆర్ వెంకంపేటలో డాక్టర్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ కార్యకర్తలు, నాయకులు.

జోహార్ వైఎస్సార్..!



పార్వతీపురం రూరల్: ఎమ్మార్‌నగరంలో వైఎస్సార్ జయంతి సందర్భంగా పూలమాలలు వేస్తున్న ఎంపీటీసీ బి. రామారావు, మండల యువజన విభాగ నాయకులు అప్పలనాయుడు



వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలువేసి మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు, రాష్ట్ర వైఎస్సార్‌సీపీ కార్యదర్శి, తూర్పుకాపు కార్పొరేషన్ మాజీ చైర్మన్ మామిడి శ్రీకాంత్

- దివంగత ముఖ్యమంత్రికి ఘనంగా నివాళులు
- జిల్లా కేంద్రంలో 76వ జయంతి వేడుకలు



సీతానగరం:లచ్చయ్యపేటలో చిత్రపటానికి పూల మాలాంకృతం చేస్తున్న నాయకులకు మహిళలు

పార్వతీపురం టౌన్: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతిని పురస్కరించుకుని మంగళవారం జిల్లా కేంద్రంలో ఆర్టీసీ కూడలి వద్ద గల వైఎస్సార్ విగ్రహం వద్ద ఘనంగా నివాళులర్పించారు. మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు, రాష్ట్ర వైఎస్సార్‌సీపీ కార్యదర్శి, తూర్పుకాపు కార్పొరేషన్ మాజీ చైర్మన్, మామిడి శ్రీకాంత్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని మూడు మండలాలు, పురపాలక సంఘం నుంచి భారీ సంఖ్యలో వైఎస్సార్ సీపీ ప్రజాప్రతినిధుల, నాయకులు, కార్యకర్తలు, వైఎస్ఆర్ అభిమానులు పాల్గొని దివంగత నేతకు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వైఎస్సార్ విగ్రహం ప్రాంగణంలో మాజీ ఎమ్మెల్యే జోగారావు వందలాదిమంది పార్టీ శ్రేణుల సమక్షంలో వైఎస్సార్ సేవలను కొనియాడుతూ ఆయన



పార్వతీపురం రూరల్: తాళ్లబురిడిలో వైఎస్సార్ 76వ జయంతి సందర్భంగా నివాళులు అర్పిస్తున్న ఎంపీటీసీ, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు

సేవలను గుర్తుచేసుకున్నారు.

తండ్రి బాటలో తనయుడు..

మాజీ సీఎం జగన్‌మోహన్ రెడ్డి సారథ్యంలో ప్రజలకు అందించిన గొప్ప సంక్షేమ పాలన మళ్లీ రావాలన్నా వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు అందరూ సడలని దీక్షతో ముందుకు సాగి పార్టీని మరింత బలోపేతం చేసుకుంటూ మళ్లీ భవిష్యత్తులో వైఎస్ జగన్‌ను గెలిపించుకుని మన పేదల ప్రభుత్వం తెచ్చుకునే బాధ్యత మనందరిపై ఉందన్నారు.

సంక్షేమ సువర్ణయుగ పాలన సృష్టికర్త వైఎస్సార్

- మాజీ డిప్యూటీ సీఎం రాజన్నదొర



వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న మాజీ డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర

సాలూరు: ప్రజలకు ప్రాణాలు పోసిన మకుటం లేని మహారాజు,సంక్షేమ సువర్ణయుగ పాలన సృష్టికర్త దివంగత ముఖ్యమంత్రి వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి అని మాజీ డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర కొనియాడారు. దివంగత వైఎస్సార్ జయంతి సందర్భంగా సాలూరు పట్టణంలోని వైఎస్సార్‌కూడలి వద్ద వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి, జోహార్ వైఎస్సార్ అంటూ నివాళులు అర్పించారు. అనంతరం అక్కడ కేక్ కట్ చేసి వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సంక్షేమ పథకాల అమలులో మకుటంలేని మహారాజు వైఎస్సార్‌కాగా ఆయన అడుగుజాడల్లో సంక్షేమం, అభివృద్ధి సువర్ణయుగ పాలనను ఆయన తనయుడు జగన్‌మోహన్‌రెడ్డి తనపాలన ద్వారా చూపించారన్నారు. అందుకే రాష్ట్రమంతా నేడు వైఎస్సార్ జయంతి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పువ్వల ఈశ్వరమ్మ, వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు, మున్సిపల్ వైస్‌చైర్మన్ వంగపండు అప్పలనాయుడు, ప్రజాప్రతినిధులు, నాయకులు గిరి రఘు, గొర్లె జగన్‌మోహన్‌రావు, దండి శ్రీనివాసరావు, నారాయణ,గండిపల్లి రాము తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మూడు మండలాల ఎంపీపీలు మజ్జి శోభారాణి, గుడివాడ నాగమణి, బలగ రమణమ్మ, వైఎస్సార్‌సీపీ జిల్లా వైస్ ప్రెసిడెంట్ బలగ శ్రీరాములు నాయుడు, జెడ్పీటీసీలు బలగ రేవతమ్మ, మామిడి బాబ్జీ, అలజంగి రవికుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ బోను గౌరీశ్వరి, వైస్ చైర్‌పర్సన్ కొండపల్లి రుక్మిణి, యిండుపూరు గుణేశ్వర రావు, మూడు మండలాలు, పురపాలక సంఘం పార్టీ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, బొమ్మి రమేష్, బొంగు చిట్టి రాజు, పాలవలస మురళీకృష్ణ, వైస్ ఎంపీపీలు వెలిది సాయిరాం, బి రవికుమార్, టీ సూర్యనారాయణ, సిద్దా జగన్నాథం, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు పోల సత్యనారాయణ, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర వివిధ వర్గాల అధ్యక్షులు, మాజీ పీఏసీఎస్ అధ్యక్షులు, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



బలిజిపేట: వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసిన నివాళులర్పించిన నాయకులు

బాబు మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్దాం



సమావేశంలో మాట్లాడతున్న వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు శత్రుచర్ల పరీక్షిత్ రాజు

- వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు శత్రుచర్ల పరీక్షిత్ రాజు



సమావేశానికి హాజరైన పార్టీ శ్రేణులు

పార్వతీపురంటౌన్: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏడాది కాలంగా చేసిన మెసాలను ప్రజల్లోకి తీసుకెళ్దామని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు శత్రుచర్ల పరీక్షిత్‌రాజు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం పార్వతీపురం పట్టణంలోని రాయల్ కన్వెన్షన్ హాల్‌లో బాబు ష్యూరిటీ..మోసం గ్యారంటీపై నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ నాయకులతో మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు ఆధ్వర్యంలో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 'రీకాలింగ్ చంద్రబాబుస్ మేనిఫెస్టో' పోస్టర్‌ను వైఎస్సార్‌సీపీ నాయకుల ఆధ్వర్యంలో విడుదల చేశారు. అనంతరం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి సందర్భంగా పార్టీ ముఖ్య నాయకులంతా కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షుడు శత్రుచర్ల పరీక్షిత్ రాజు మాట్లాడుతూ హామీలు విస్మరించిన కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు ఛీదరించుకుంటున్నారన్నారు. సూపర్‌సిక్స్ పథకాలు ఇవ్వకుండా ప్రజలను మోసం చేసిన తీరును ఇంటింటికీ వైఎస్సార్‌సీపీ క్యాడర్ వెళ్లి వివరించాలని కోరారు. రాష్ట్రంలో అమలవుతున్న రెడ్ బుక్ రాజ్యాంగానికి ఎవరూ భయపడరని, వైఎస్సార్‌సీపీ నాయకులకు, కార్యకర్తలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు బలగ శ్రీరాములు నాయుడు, పార్టీ ప్రధాన కార్యదర్శి పోల సత్యనారాయణ, పట్టణ అధ్యక్షుడు కొండవల్లి బాలకృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు బొమ్మి రమేష్, పాలవలస మురళీకృష్ణ, బొంగు చిట్టి రాజు, మున్సిపల్ చైర్‌పర్సన్ బోను గౌరీశ్వరి, వైస్ చైర్మన్‌లు కొండపల్లి రుక్మిణి, యిండుపూరు గున్నేశ్వర రావు, జెడ్పీటీసీలు అలజంగి రవి కుమార్, ఎంపీపీలు మజ్జి శోభారాణి, నాగమణి, బలగ రమణమ్మ, వైస్‌ఎంపీపీలు వి.సాయిరాం, సిద్దా జగన్నాథం, బంకురు రవికుమార్, తప్పిట ప్రసాద్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కౌన్సిలర్‌లు, పార్టీ ప్రతినిధులు, పార్టీ వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, సంయుక్త కార్యదర్శులు, వార్డు ఇన్‌చార్జిలు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

మోసపూరిత హామీలను ఎండగడదాం..



చంద్రబాబు ప్రజలకు మోసపూరిత హామీలు ఇచ్చి ఎన్నిలకు ఇచ్చి అధికారం చేపట్టిన వాటని విస్మరించారు. ఆ మోసపూరిత హామీలను ఎండగడదాం. హామీలు అమలు చేసేంత వరకు వైఎస్సార్‌సీపీ శ్రేణులు కూటమి ప్రభుత్వాన్ని నిలదీస్తారు. నిరుద్యోగ యుతీ, యువకులకు నెలకు రూ. 3 వేలు నిరుద్యోగ భృతి స్తామన్నారు. ఇప్పటి వరకు ఎక్కడా ఇవ్వడం లేదు. బాబు ష్యూరిటీ.. మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని 5 వారాలు నిర్వహించి ఇంటింటికి వెళ్లి చంద్ర బాబు చేస్తున్న మోసాలను ప్రజలకు వివరిస్తాం. – మామిడి శ్రీకాంత్, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి, తూర్పు కాపు కార్పొరేషన్ మాజీ చైర్మన్

వైఎస్సార్‌సీపీని సంస్థాగతంగా బలోపేతం చేద్దాం



సీఎం చంద్ర బాబు చేస్తున్న మోసాలను బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ నినాదంతో ప్రజల్లోకి తీసుకువెళ్దాం. కూటమి ప్రభుత్వ పాలన, చంద్రబాబు మోసపూరిత వాగ్దానాలపై ప్రజల్లో చర్చ జరుగుతోందని, ప్రజల గొంతుకగా వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, నాయకులు ముందుకు సాగుతూ కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడదాం. వైఎస్సార్‌సీపీని సంస్థాగతంగా బలోపేతం చేద్దాం.

అలజంగి జోగారావు, మాజీ ఎమ్మెల్యే పార్వతీపురం

అద్దె బస్సు డ్రైవర్ల సమ్మె



ఆర్టీసీ డిపో ఆవరణలో నిరసన తెలుపుతున్న అద్దె బస్సు డ్రైవర్లు

పార్వతీపురం టౌన్: ఆర్టీసీలో అద్దె బస్సు డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి సుబ్బారావమ్మ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఆర్టీసీ డిపో ఆవరణలో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అద్దె బస్సు యజమానులు, ఆర్టీసీ అధికారులు డ్రైవర్లపై తొలగింపుల వేధింపులు ఆపివేసి సానుకూలంగా స్పందించి అద్దె బస్సు డ్రైవర్ల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరారు. కార్మికుల సమస్య పరిష్కరించి న్యాయం జరిగే వరకూ డ్యూటీలకు వెళ్లేది లేదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో పార్వతీపురం డిపో యూనియన్ ప్రెసిడెంట్ కేవీ చారి, సెక్రటరీ పీడీ ప్రసాద్, ఎ.అశోక్, సీనియర్ నాయకులు వీడీ ప్రసాద్ సునీల్, వీవీ రమణ తదితర కార్మికులు సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి వై.మన్మథరావు జిల్లా ఉపాధ్యక్షుడు రెడ్డి వేణు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ నాయకులు బొత్స వెంకటరమణ, జిల్లా కోశాధికారి గొర్లె వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తం



ఆశ వర్కర్స్‌తో మాట్లాడుతున్న ఆర్‌బీఎస్‌కే ఎన్‌సీడీ ప్రోగ్రాం అధికారి జగన్మోహనరావు

బలిజిపేట: ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆర్‌బీఎస్‌కే ఎన్‌సీడీ సీడీ పీఓ. జగన్మోహన్ రావు సూచించారు. ఈ మేరకు బలిజిపేట పీహెచ్‌సీని ఆయన మంగళవారం ఆకస్మికంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆశ వర్కర్స్‌తో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ పాఠశాల పిల్లలకు హిమోగ్లోబిన్ పరీక్షలు చేయాలని, వారిలో హిమోగ్లోబిన్ శాతం తగ్గకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో క్లోరినేషన్ చేయించాలని, బ్లీచింగ్‌లు జల్లించాలని, పారిశుధ్య సమస్యలు లేకుండా జాగ్రత్త పడాలని పిలుపునిచ్చారు. అనంతరం పీహెచ్‌సీలో రికార్డులను పరిశీలించారు. గర్భిణుల్లో రక్తహీనత లేకుండా చూడాలని ఐరన్ ఫోలిక్ ఆసిడ్ టాబ్లెట్స్ మింగించాలని సూచించారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారిణి క్రాంతి కిరణ్మయి, డిప్యూటీ డెమో సన్యాసిరావు, ఎపిడమిక్ ఈఓ సత్తిబాబు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

కార్మిక పోరాటాలకు ప్రభుత్వాలే బాధ్యత వహించాలి



మాట్లాడుతున్న నాయకురాలు సుబ్బరావమ్మ

సాలూరు: కార్మిక వర్గాలకు ద్రోహం చేసే నిర్ణయాలను వెంటనే నిలిపివేయాలని కార్మికవర్గం చేస్తున్న పోరాటాలకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలే బాధ్యత వహించాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కె.సుబ్బారావమ్మ అన్నారు. దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు ఈ నెల 9న తలపెట్టిన సార్వత్రిక సమ్మె ప్రచార కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆమె పట్టణంలోని లారీ ఓనర్స్ అసోసియేషన్ వద్ద కార్మికులు, యజమానులు, పట్టణంలో చింతపిక్కల గొడౌన్ వద్ద కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లేబర్ కోడ్ రద్దు చేసి కార్మిక వర్గానికి నష్టం చేసే విధానాలు ఆపాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనాలు పెంచాలని, నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని, ఉద్యోగాలు పర్మినెంట్ చేయాలని తదితర డిమాండ్లు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో పలు యూనియన్ల నాయకులు ఎస్‌వై నాయుడు, శ్రీను, రమేష్, శ్యామల, నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

నిషేధిత పదార్థాలు విక్రయిస్తే కఠిన చర్యలు



పాన్‌షాపుల్లో విక్రయిస్తున్న వస్తువులను పరిశీలిస్తున్న సీఐ అప్పలనాయుడు

సాలూరు: ఖైనీలు, గుట్కాల వంటి నిషేధిత పదార్థాలు విక్రయిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పట్టణ సీఐ అప్పలనాయుడు హెచ్చరించారు. ఈ మేరకు మంగళవారం పట్టణంలోని పలు పాఠశాలలు, కళాశాలల సమీపంలో గల పాన్‌షాప్‌ల వద్ద తనిఖీలు నిర్వహించారు.అక్కడ విక్రయిస్తున్న సరుకులను పరిశీలించారు. గుట్కాలు, సిగరెట్లు విక్రయిస్తున్న పదిమంది దుకాణదారులను గుర్తించి ఒక్కొక్కరికి రూ.200 చొప్పున రూ.2 వేలు జరిమానా విధించారు. ఇకపై ఇటువంటి విక్రయాలు చేస్తే కఠిన చర్యలు తీసుకోనున్నట్లు సీఐ స్పష్టం చేశారు.

దుకాణాల్లో పోలీసుల ఆకస్మిక తనిఖీ

పార్వతీపురం రూరల్: ఐజీ ఆకే రవికృష్ణ, ఎస్పీ ఎస్‌వీ మాధవ్ రెడ్డి ఆదేశాల మేరకు పార్వతీపురం మన్యం జిల్లా వ్యాప్తంగా పోలీసులు, ఈగల్ బృంద సభ్యుల ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల సమీపంలో ఉన్న కిరాణా షాపులు, పాన్‌షాపుల్లో ఆకస్మిక తనిఖీలు మంగళవారం చేపట్టారు. ఈ తనిఖీల్లో ఆయా షాపుల్లో విక్రయాలకు సిద్ధంగా ఉంచిన పొగాకు ఉత్పత్తులను గుర్తించి 15షాపులకు జరిమానాలు విధించినట్లు పోలీసు అధికారులు తెలిపారు. విద్యాసంస్థలకు వంద గజాల పరిధిలో ఉన్న దుకాణాల వద్ద చెడు వ్యసనాలకు సంబంధించిన వస్తువుల విక్రయాలు చేయరాదని దుకాణా దారులకు తెలిపారు. అలాగే ఆయా దుకాణాలకు ముందు పొగాకు ఉత్పత్తులు అమ్మకం లేదనే బోర్డులను ఏర్పాటు చేయాలని వ్యాపారులకు సూచించారు. చిన్నారులు, యువత భవిష్యత్ దృష్ట్యా వ్యాపారులు బాధ్యతగా మెలగాలని ఈ సందర్భంగా వారికి అవగాహన కల్పించారు. ఈ తనిఖీల్లో పార్వతీపురం పట్టణ సీఐ కె.మురళీధర్, ఎస్సై గోవింద, ఈగల్ కమిటీ సభ్యుడు కృష్ణమోహన్, మరికొందరు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పీఎం సూర్యఘర్ లక్ష్యాలను చేరుకోవాలి

సాలూరు:

మెప్మా సిబ్బంది పీఎం సూర్యఘర్ లక్ష్యాలను చేరుకోవాలని మెప్మా పీడీ జీవీ చిట్టిరాజు సూచించారు. ఈ మేరకు మంగళవారం ఆయన పట్టణంలోని మెప్మా కార్యాలయంలో సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీఎం సూర్యఘర్ లక్ష్యాల ప్రగతిపై సమీక్షించారు.బ్యాంకు లింకేజీ తీసుకున్న ప్రతి వ్యక్తి జీవనోపాధిని ఏర్పాటు చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చూడాలని సూచించారు. స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్రలో భాగంగా అందరూ తడిచెత్త, పొడిచెత్తను వేరుచేసి హోం కంపోస్టు తయారుచేసే విధంగా కిచెన్ గార్డెన్, టెర్రస్ గార్డెన్‌లపై అవగాహన పెంపొందించాలన్నారు. కార్యక్రమంలో ఎల్‌హెచ్ కృష్ణ, గోవిందరావు, డీఆర్పీ వెంకటరమణ, సీఓలు, సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.